దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 248 | బుధవారం16. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## రాజీవ్ యువ వికాసం కింద అర్హులకు రూ.1 లక్ష

రాజీవ్ యువ వికాసం పథకం విషయంలో కీలక అప్ డేట్ వెలువడింది. నవంబర్ 19 నుంచి రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులకు రూ.1 లక్ష వరకు స్వయం ఉపాధి ఆర్థిక సాయం అందించేలా చర్యలు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. ఇవాళ ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క, అడ్లూరి లక్ష్మణ్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పనితీరుపై ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద, బహుజన వర్గాల సంక్షేమం, విద్యాభివృద్ధి, యువతకు స్వయం ఉపాధి కల్పనే మా ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని విద్యారంగ అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని భట్టి స్పష్టం చేశారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కేంద్రీకృత వంటశాలల ఏర్పాటును వేగవంతం చేయాలని, పూర్వ విద్యార్థుల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని సూచించినట్లు భట్టి తెలిపారు. అలాగే స్టడీ సర్కిళ్ల ద్వారా అత్యుత్తమ శిక్షణ, ఎస్సీ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టే దిశగా నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు.

## మోదీ నిబద్ధతకు అద్దంగా బ్రిక్స్



- 15 మంది దేశాధి నేతలతో భేటీలు!
- ఢిల్లీలో ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు
- సదస్సుతో పాటు 15 ద్వైపాక్షిక భేటీల్లో మోదీ
- రష్యా, చైనా అధ్యక్షులతో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు

[redacted] ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యపరంగా తనదైన శైలిని, అలుపెరగని శక్తిని మరోసారి ప్రదర్శించారు. ఢిల్లీలోని మిగతా 2లో..

## న్యాయవ్యవస్థపై విమర్శలు

న్యాయ వ్యవస్థ అనేది విమర్శలకు, పరిశీలనకు అతీతమైనదేమీ కాదని రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో న్యాయస్థానాల పనితీరుపై వచ్చే సరైన విమర్శలు, సూచనలు జవాబుదారీతనాన్ని పెంచడానికి ఎంతో అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై విమర్శలు అవసరమేనని, న్యాయవ్యవస్థను ప్రశ్నించొచ్చు.. విమర్శించొచ్చన్నారు. ప్రజా విశ్వాసమే న్యాయ వ్యవస్థకు అసలైన బలమని ఆయన పేర్కొన్నారు. నిన్న ఢిల్లీలో జరిగిన రామ్ జెఠ్మలానీ 6వ సంస్మరణ ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయ వ్యవస్థ పరిశీలనకు అతీతంగా ఉండలేదని వ్యవస్థ పనితీరుపై వచ్చే నిర్మాణాత్మక, ఆధారసహిత విమర్శలు ప్రజాస్వామ్యానికి మేలు చేస్తాయన్నారు. ఇవి సంస్థాగత జవాబుదారీతనానికి, తప్పులను దిద్దుకోవడానికి దోహదపడతాయని వ్యాఖ్యానించారు.

## తెలుగు రాష్ట్రాలకు 5 లక్షల ఇళ్ల కేటాయింపు

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయింపు
- "2019-24 మధ్య కాలంలో ఏపీకి 1.78 లక్షల ఇళ్లు కేటాయించగా.
- . దానిలో కేవలం 42వేల ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి.
- 2019-24 మధ్య గ్రామీణ ఆవాస యోజన పథకంలో తెలంగాణ చేరలేదు.
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి
- రెండుమూడు సార్లు ఇళ్ల కేటాయింపు కోసం విజ్ఞప్తి చేశారు.





## యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు.. ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా?

రూ.2000 వరకు ఉండే యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు/పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేయరాదని కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ స్పందించింది. యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు.. ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా..? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించడానికి కేంద్రం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేసిందంటూ విమర్శించారు.

# మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం

- తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- గ్లోబల్ సమిట్‌కు హాజరుకావాలని ఆయన్ను సీఎం ఆహ్వానం
- "వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగాఖాన్ ఫౌండేషన్‌ది అత్యంత కీలకపాత్ర.
- ఫౌండేషన్ సాయంతో మండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించుకున్నాం.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నాం.
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమిట్ నిర్వహిస్తున్నాం.
- 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారు"
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలన్నీ తొలగిపోయి, ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

**తొలి సమయం హైదరాబాద్**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి శ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని కోరారు. భారత పర్యటనలో ఉన్న ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ గారు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని పేర్కొంటూ, హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించడం, అలాగే నగరంలోని కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై సిద్ధం చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి గారు వివరించారు. మూసీ నది వెంట నైట్ ఎకానమీ కార్యకలాపాల దిశగా తీర్చిదిద్దుతున్న విషయాలను తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్టు వివరించారు.

## లోతుకుంట భూములపై వాస్తవాలు తెలుస్తాయి



మహానగరంలో సంచలనం సృష్టించిన లోతుకుంట భూవివాదంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువడించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. కాలపరిమితి ముగియడంతో ఈ భూవివాదానికి సంబంధించిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసిందని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా కోర్టు తీర్పులపై అప్పీల్ దాఖలు చేయడానికి 90 రోజుల చట్టపరమైన గడువు ఉంటుందని కమిషనర్ రంగనాథ్ అన్నారు లోతుకుంట భూవివాదానికి సంబంధించిన కేసులో అప్పీల్ దాఖలు చేయడానికి ఏకంగా 219 రోజులు పట్టిందని, నిర్ణీత కాలపరిమితి ముగియడం వల్లే సుప్రీంకోర్టు పిటిషన్‌ను తోసిపుచ్చింద

## రియల్ లైఫ్ థ్రిల్లర్ నీడను కూడా వదల్లేదు

### బొల్లారం వెపన్స్ చోరీ కేసులో 'సినిమా స్టైల్' ఇన్వెస్టిగేషన్



తొలి సమయం హైదరాబాద్ దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బొల్లారం మిలటరీ మద్రాసు రెజిమెంట్ వెపన్స్ చోరీ కేసులో హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో పాటు మిలటరీ అధికారులు, రాష్ట్రంలోని వివిధ పోలీసు విభాగాలు, కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు జరిపిన ఇన్వెస్టిగేషన్ ఇప్పుడు అత్యంత ఆసక్తిని రేపుతోంది. ఈ మిస్టరీ ఛేదన వెనకాల సాగిన పోలీసుల కష్టం, దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారుల మిగతా 2లో..




## జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- యువత ఆశయాలను వినడానికి దేశం సిద్ధంగా ఉంది
- దేశం మనకు ఏం చేసిందని ప్రశ్నించకుండా.. మనం దేశం కోసం ఏం చేశామని ప్రశ్నించుకోవాలి
- మిమ్మల్ని మీరు జెన్‌జీ, జెన్ ఆల్ఫా అని పిలుచుకున్నా సరే..
- మీరు చెప్పేది వినడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.
- కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది? అందులో మీ పాత్ర ఏమిటి?,
- మీరు దేశం కోసం ఏం సాధించవచ్చు? అనే విషయాల గురించి తప్పక ఆలోచించాలి.

## సీఎం రేవంత్‌రెడ్డితో నాకు గొడవల్లేవ్

- టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా సాగింది
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్
- బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం
- కుల సర్వేతో తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం
- కుల సర్వేను కేంద్రం తొక్కి పెట్టడం దురదృష్టకరం
- "సీఎం రేవంత్‌రెడ్డితో నాకు ఎక్కడా గొడవ జరగలేదు.
- సీఎంతో అభిప్రాయ భేదాలు వచ్చినా సాయంత్రానికే సరి చేసుకున్నాం.
- పార్టీ విషయంలో సీఎం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు.
- బీసీ మంత్రిని తొలగించినప్పుడు నేను కూడా బాధపడ్డా.
- ఏఐసీసీ నిర్ణయం మేరకే సురేఖపై చర్యలు తీసుకున్నాం.



## కోదాడలో కొలువుల జాతర

### యువతకు భారీ అవకాశాలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తొలి సమయం హైదరాబాద్ సమాజంలో ప్రస్తుతం అతి పెద్ద సమస్య నిరుద్యోగమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 300 కంపెనీలు వచ్చే అవకాశం ఉందని.. దాదాపు 25 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా మిగతా 2లో..

## పంతాలకు పోయి పదోన్నతులు కోల్పోవద్దు: డీజీపీ సీ.వీ.ఆనంద్



తొలి సమయం హైదరాబాద్
ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డీఎస్పీల నుండి అదనపు ఎస్పీలుగా పదోన్నతుల అంశంలో కీలక ముందడుగు పడింది. డీజీపీ సీ.వీ. ఆనంద్ చొరవతో సమస్య పరిష్కారం దిశగా కదలిక మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన 37 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు రావాల్సి ఉండగా కొందరు అధికారులు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలంగా పదోన్నతుల ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ చొరవ తీసుకుని మంగళవారం డీజీపీ కార్యాలయంలో ఆయా బ్యాచ్‌ల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పంతాలకు పోయి పదోన్నతులు కోల్పోవద్దని 1991, 1995, 1996 బ్యాచ్‌ల డీఎస్పీలకు డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. పదోన్నతుల విషయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు తాను చొరవ తీసుకుంటానని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మాట తప్పడం.. మడమ తిప్పడం రేవంత్ రెడ్డి ట్రేడ్‌మార్క్

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలం
- ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై సదస్సు
- ముఖ్యమంత్రి బెదిరింపులకు భయపడేందుకు ఉద్యోగులు బానిసలు కాదు
- అధికారంలోకి వచ్చాక ఉద్యోగులు సంతోషంగా, గౌరవంగా ఉండేలా చూస్తాం
- ఉద్యోగులకు ఇచ్చే డీఏలు, పీఆర్సీ, పెన్షన్లు, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం
- ఉద్యోగులకు గత 32 నెలలుగా ఆరు డీఏలు బకాయిలు పెట్టారు
- పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన కరవు భత్యాన్ని ఈ ముఖ్యమంత్రే మింగేశారన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు..



తొలి సమయం హైదరాబాద్
వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ తమపై దాడులకు తెగబడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం నిరాశ నిస్పృహల్లో ఉంది అందుకే ప్రతిరోజు అటెన్షన్ డైవర్షన్ కి పాల్పడుతుందన్నారు. నిన్న తన పీఆర్వో మహేష్ ముదిరాజ్, పీఏ మహేందర్ రెడ్డి పై జరిగిన దాడి ఘటనపై కేటీఆర్ ఇవాళ స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఇంటిమీద దాడి జరిగిందని, ప్రాణాలకు లెక్క చేయకుండా తెలంగాణ కోసం పోరాడిన నిన్న మళ్ళీ పోలీస్ స్టేషన్ లోపలే 15 మందితో ఈ ప్రభుత్వం నా పీఆర్వో, పీఏలపై దాడికి ప్రయత్నించిందని నిన్న పోలీస్ స్టేషన్?లో దాడికి ప్రయత్నించింది గుండాలా? పోలీసులా? మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలన్నారు. మా వారిపై జరిగిన దాడిపైన ఎఫ్ఐఆర్ నమోదు చేయమంటే కూడా చేయలేదని, తెలంగాణలో పోలీస్ శాఖ కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువగా పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్‌లో దాడులకు తెగబడిన గుండాలకు పోలీస్‌లు మద్దతు ఇచ్చి ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం లేదని, మా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరినా పోలీసులు నమోదు చేయలేదన్నారు.

## మట్టి గణపతి ప్రతిష్ఠ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 14**
తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మట్టి గణపతిని ప్రతిష్ఠించారు.
ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వినాయకుని కృపతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆమె, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల స్థానంలో మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ హిత గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి గణపతుల వినియోగం వల్ల నీటి వనరులు కాలుష్యం కాకుండా ప్రకృతి పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి గణపతి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెబ్బేర్‌లో కరాటే విద్యార్థులకు బెల్టు ప్రధానం



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 15**
పెబ్బేరులో కరాటే బెల్ట్ పోటీలు నిర్వహించారు ఈరోజు పెబ్బేరులో కరాటే శీను అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్టు నిర్వహించారు ఇందులో ఎల్లో బెల్ట్ విభాగంలో శ్రీ మహతి ..జయదీప్. పునీత్ .జస్విక్ .జోష్ణ . నేహంత్ నారాయణ. ఎల్లో బెల్ట్ సాధించాలని . ఆరంజ్ బెల్ట్ విభాగంలో. టీ నా. నిత్యశ్రీ. గ్రీన్ బెల్ట్ భాగంలో రోహిత్ నాయక్ . సాయి చరణ్. మెరూన్ బెల్ట్ భాగంలో .జాహ్నవి. బెల్టులు సాధించారు అని ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ జాహ్నవి. తశ్విన్. ధనుష్. గౌతమ్.భవిత .పాల్గొన్నారు అని మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా గుర్తించాలి

**పెబ్బేరు తాసిల్దార్ కు బిజెపి వినతి**



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 15**
సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా ప్రభుత్వం గుర్తిస్తూ.... బీజేపీ పార్టీ సూచించిన సప్త సంకల్పాలను అమలుపరచాలని , భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్ రంగస్వామి గౌడ్ గారు, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు గారు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శినరసింహనాయుడు గారు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్ బాబు గారు, సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ గారు, అరుణ్ కుమార్ గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్వాల సర్వేశ్వర్ గౌడ్ గారు, పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు కావాలి రవితేజ గారు,సీనియర్ నాయకులు వడ్ల కార్తీక్ చారి, గోనెల అరవింద్, పురుషోత్తం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు మండల సర్పంచ్‌ల సంఘము నూతన అధ్యక్షులుగా అరుణ ఎన్నిక



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 15**



పెబ్బేరు మండల నూతన సర్పంచ్‌ల అధ్యక్ష ఎన్నికల నేడు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో జరగగా, ఇట్టి సమావేశానికి పెబ్బేరు మండల పరిధిలోని 14 గ్రామాలకు చెందిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు హాజరవగా,కంచిరావుపల్లి గ్రామ సర్పంచ్ శ్ర అరుణ(బీసీ) మండల అధ్యక్షురాలుగాఎన్నుకున్నారు . గుడిసె అశోక్ గారు ఉపధ్యక్షులు స్వరాజ్యం బాబు రెడ్డి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్ సహాయ కార్యదర్శి +.పద్మమ్మ ఒ +.మన్యం ప్రచార కార్యదర్శులు దండు పద్మమ్మ కోశాధికారి జయన్న ఒ బాలరాజు కార్యవర్గ సభ్యులుగా కే . న్ నిఖిత గోవిందు నాయుడు గౌరవ సలహాదారు ఎన్నుకోవడం జరిగింది.అనంతరం అరుణ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఎనుకున్న అందరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సర్పంచ్ ల సమస్యపై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ లతో పాటుగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కనిపించని సర్పంచ్...
# పట్టణంలో మకాం వేసిన సర్పంచ్ !

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్15**
పంచాయతీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలిచ్చిన అభ్యర్థులు.. విజయం సాధించాక స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండట్లేదు. ప్రస్తుతం ఎలినో వ్యాపిస్తున్న సమయంలో గ్రామాల్లో లేకపోవడంతో తగిన సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరవ-య్యారు. తమ అవస్థలను ఎవరికి చెప్పాలోనని పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.
పల్లె ప్రగతే లక్ష్యమని.. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై స్పందిస్తామని.. అభివృద్ధికి పాటుపడతామంటూ పంచాయతీ ఎన్నికల సమయంలో అభ్యర్థులు హామీలిచ్చారు. విజయం సాధించాక మౌలిక వసతుల కల్పన అటుంచితే స్థానికంగా ఉండటమే గగనంగా మారింది. ప్రస్తుతం ఎలినో వ్యాపిస్తున్న సమయంలో గ్రామాల్లో లేకపోవడంతో తగిన సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరవయ్యారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రం మొక్కుబడిగా వచ్చి వెళ్తున్నారు. కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.తమ అవస్థలను ఎవరికి చెప్పాలోనని ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో ఇదే దుస్థితి నెలకొంది.




పెబ్బేరు మండలంలోని 20 మంది సర్పంచుల్లో 40 శాతం మంది వివిధ కారణాలతో పట్టణంలోనే ఉంటున్నారు. తమ పంచాయతీ పరిధిలోని సమస్యలను పట్టని ప్రథమ పౌరులు తమ గ్రామాలకు చుట్టపుచూపుగా వచ్చి పోతున్నారు. సమీప పట్టణాల్లో ఉన్న వారు అవసరానికి అనుగుణంగా గ్రామాలకు వచ్చి వెళ్లడంతో పాటు మండల, అధికారిక సమావేశాలకు హాజరయ్యి.. నెలకోసారి వచ్చి తళుక్కున మెరిసి వెళ్తున్నారు. గ్రామాల్లో కనీస వసతులైన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలకు కనాకష్టం అవుతోంది. తమ అవస్థలను చెప్పుకోవడానికి గ్రామ పెద్ద లేకపోవడంతో ప్రతి చిన్న విషయానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అలా వెళ్లిన వారిని అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.గ్రామాల్లో చిన్న తగాదాలు ఏర్పడినప్పుడు చేసి పరిష్కరించేవారు లేక నేరుగా పోలీసులను ఆశ్రయించి పనులు చేసుకుంటున్నారు.కొన్ని గ్రామాల్లో సర్పంచ్ లకు బదులు వారి తండ్రులు, భర్తలు వారి కుమారులు పెత్తనం చేలాహిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడంలో జాప్యం జరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**చట్టం ఏం చెబుతుందంటే....**
పంచాయతీ చట్టం 26(2) ప్రకారం.. ఎన్నికైన సర్పంచి గ్రామాన్ని 15 రోజులు విడిచి ఉండొద్దు అలా వెళ్లాల్సి వస్తే.. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఉపసర్పంచికు బాధ్యతలు అప్పుజెప్పి వెళ్లాలి. తిరిగివచ్చాక అధికారుల ఆదేశంతో ఉపసర్పంచి నుంచి బాధ్యతలు స్వీకరించాలి. ఎక్కడా ఇలా జరిగిన దాఖలాలు లేవు. జిల్లాలో ఎవరూ ఈ నిబంధన పాటించడం లేదు. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## దాట్ల గణిత ఉపాధ్యాయుడు రాపోలు విజయ్ కుమార్‌కు ఘన సత్కారం

**-ప్రధానోపాధ్యాయులు...కొమ్మవరపు కృష్ణయ్య**

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 15:**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాపోలు విజయ్ కుమార్ కు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా హెచ్.ఎం కృష్ణయ్య మాట్లాడుతూ.. విజయ్ కుమార్ గణితాన్ని సులభ పద్ధతిలో బోధిస్తూ, పిల్లల్లో గణితం పట్ల అభిరుచి



కలిగేలా చేస్తున్నారని, పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడంలో వారి కృషి అమోఘమని కొనియాడారు. అందరు ఉపాధ్యాయులతో తలలో నాలుకగా ఉంటూ, పిల్లలను క్రమశిక్షణ మార్గంలో ఉంచుతూ గుణాత్మక విద్యను అందిస్తున్నారని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు వన్నె తెచ్చారని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, ఉమా మహేశ్వరి, మాధవి, రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయ్ కుమార్ ను అభినందించారు.

## తొర్రూరుపై ఎమ్మెల్యే ఫోకస్ - అధికారులకు కీలక ఆదేశాలు

- **అధికారులు-ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి,**
- **ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి**

**తొలి సమయం - తొర్రూరు సెప్టెంబర్ 15**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొర్రూరు మండలంలోని గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకు న్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులు నాణ్యతతో, ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని



ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. తొర్రూరు మండలాన్ని



అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం కీలకమని, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏఐకెఏం ఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**తొలి సమయం, దంతాల పెల్లి/మహబూబాబాద్ సెప్టెంబర్ 15:**
దంతాలపల్లి మండలం రేక్యా తండాలో ఏఐ కే ఎం ఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ. దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు.పెరుగుతున్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగు ఖర్చులకు అనుగుణంగా పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. ఏం ఎస్పీ ప్రకటించడం మాత్రమే కాకుండా, ఏం ఎస్ పి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయకుండా చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు రైతు వ్యతిరేక మైనవి అన్నారు, ఆ చట్టాలను రైతులు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే తీసుకునేలా చేశారని గుర్తుచేశారు. అయితే వ్యవసాయ మార్కెట్‌పై కార్పొరేట్ పట్టు, రైతులు దోపిడీ కి




ఇంకా గురికావడం కొనసాగుతున్నాయని అన్నారు. రైతుకు గిట్టుబాటు ధర, పంటలకు ప్రభుత్వ కొనుగోలు, రుణ విముక్తి, పంట నష్టపరిహారం కల్పించాలి. రైతు--కూలీ ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేయాలి అన్నారు . ఈ డిమాండ్లతో సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (**A.I.K.M.S**) జాతీయ మహాసభలను రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బంగారి శ్రీనివాస్ సర్వం రమేషు రవి నరేష్ కిక్య లక్ష్మి మాల్యా రాములు భాను రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయాలి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 15:**
కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ,వారోత్సవాల్లో భాగంగా అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తులతో ఎం సిపిఐ యూ ఆధ్వర్యంలో నివాళు లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం సిపిఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి నినాదంతో సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఆయన అన్నారు.ఇట్టి పోరాటం 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు కొనసాగిందని ఆయన అన్నారు. ఆంధ్ర మహాసభ లో కమ్యూనిస్టు పార్టీ పిలుపును అందుకున్న గ్రామీణ ప్రాంతాలలోని రైతులు, చేతివృత్తుల వారు, బడుగు బలహీన వర్గాలు,కష్టజీవులు,సామాన్య ప్రజలు, నిరంకుశ నైజాం ప్రభుత్వ సైన్యంపై నెహ్రూ,పటేల్ సైన్యాలపై ఆయుధాలు చేత పట్టి పోరాటం నిర్వహించి 10 లక్షల ఎకరాల భూస్వాముల భూములను గుంజి పేద ప్రజలకు పంచడం జరిగింది.అదేవిధంగా 3,000 గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పరచుకున్నారని ఈ మహత్తర పోరాటంలో 4,000 మంది అమరులైనారని ,లక్షలాదిమంది ప్రజలు క్షతగాత్రులైనారని ఆయన అన్నారు.ఈ మహత్తర పోరాటంతో నైజాం ప్రభుత్వం చివరి రాజ్ మీరు ఉస్మాన్



ఆలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్ కు సరెండర్ అయినాడని ఆయన అన్నారు.ఈ తెలంగాణ గడ్డపై నీ కాళ్లు మొక్కుతా అన్న సామాన్య ప్రజలను ఆయుధాలు పట్టి సాయుదులుగా మలిచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే, అది ఎర్రజెండా అని ఆయన అన్నారు. ఈ మహత్తర పోరాటాన్ని పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్, రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సుద్దాల హనుమంతు, చాకలి ఐలమ్మ, మద్ది కాయల లక్ష్మక్క, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఎస్. వి .కే. ప్రసాద్, ఎస్. సుగుణమ్మ, ఇలాంటి యోధులు, కవులు, రచయితలు, కళాకారులు నేతృత్వం వహించి నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించినారని ఆయన అన్నారు.అదేవిధంగా దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, బండి యాదగిరి లాంటి అనేకమంది వీరోచిత పోరాటంలో ప్రాణాలను ఎదు రొడ్డి బలి అయినారని ఆయన అన్నారు. ఇట్టి పోరాటంలో పాల్గొన్న చరిత్ర లేని బిజెపి దాని మత సంస్థలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించి తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి పూనుకుంది దీనిని వక్రీకరించడం తగదని ఆయన అన్నారు.వాస్తవికంగా ఈ పోరాటం జాగిర్దారులకు, జమీందారులకు, నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగింది అని తెలిపారు. భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవాడిదే భూమి కోసం జరిగిన పోరాటమనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లోజు రామ్మోహన చారి,ఏఐసిటియు కార్మిక సంఘం నుండి గుగులోతు చిన్నరాజు, దుగ్గిరాల వెంకన్న, కనుకుల భాస్కర్, బానోతు రాజా, లాకావతు రవి, ఆంగోత్ బద్రి నాయక్, అందే భాస్కర్ రామ తార, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఒక క్వింటా బియ్యం వితరణ

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 15:**

ఇంటికన్నె గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన బొల్ల లచ్చమ్మ కుటుంబ సభ్యులను ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు కలిసి ప్రగాఢ సానుభూతి,తెలిపి వారికి మనోధైర్యాన్ని నింపి పరామర్శించడం జరిగింది. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీ ల బియ్యాన్ని అందజేయడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు నల్ల మాస సందీప్ మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు అయినా ఫౌండేషన్ ముందుండి సొంత కుటుం బం లెక్క ప్రతి ఒక్కరికి ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ ఉపాధ్యక్షుడు ఎండి షరీఫ్,కార్యదర్శి కోతి సాయిరాం,సహాయ కార్యదర్శి గంధసిరి మల్లేష్,కోశాధికారి గంధసిరి నరేష్,గణపారపు రమేష్,టేకుల శ్రీను,బొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ప్రారంభించిన సమ్మె గౌడ్



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 15:**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో "డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్"ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని కొమ్మడబోయిన రంజిత్‌కు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపారం దిగ్విజయంగా సాగి, యజమానికి మంచి లాభాలు తేవాలని మరియు గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల సునీత కుమారస్వామి, తండ సంపత్, జెనిగల అనిల్,జీజుల వరలక్ష్మీ సందీప్, సోమ మోహన్, అల్లి రమేష్, నల్లగొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం







**తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 15**

తొర్రూరు డిపోకు చెందిన టి ఎస్ ఆర్ టి సి సూపర్ లగ్జరీ బస్సు ఈరోజు తొర్రూరు టు హైదరాబాద్ వెళుతున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో వడ్డే కొత్తపెల్లి దాటిన కెనాల్ దగ్గర బస్సు అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్ళింది అందులో ఉన్న ప్రయాణికులకు ఏమి కాలేదు ఆర్టీసీ బస్సులో లగ్జరీ బస్సులు అని పెట్టి ప్రయాణికుల వద్ద నుండి అధిక చార్జీలు తీసుకుంటూ బస్సులో కనీసం శుభ్రత కూడా పాటించకుండా వాటర్ బాటిల్స్ ఇవ్వకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు తొర్రూరు సూపర్ లగ్జరీ బస్సుల పరిస్థితి దీనంగా మారింది లగ్జరీ బస్సు అంటే అందులో ఏసి సదుపాయం ఉంటుందని అనుకుంటారు కానీ ఏసి ఉండదు . ఒకప్పుడు చెయ్యి ఎత్తి బస్సు ఆపమంటే ఆగేది లేదు ఈరోజుల్లో బస్సు ఆపవన్న ఆపే డ్రైవర్లే లేరు డ్రైవర్ను ఎక్కడైనా రిక్వెస్ట్ ఆపమని అడిగినా గాని డ్రైవర్లు ఆపలేని పరిస్థితిలో ఉన్నారు ప్రజల వద్ద నుండి బస్సు టికెట్ కొన్న తర్వాత కనీసం ప్రజల సౌకర్యాల మేరకు చేయి ఎత్తిన చోట బస్సు ఆగడం లేదు రిక్వెస్ట్ చేసి బస్సు ఆపమన్న డ్రైవర్ ఆపలేని పరిస్థితిలో ఉన్నారు. ఇకనైనా ఆర్టీసీ వ్యవస్థలో డ్రైవర్లు మారాలని ప్రజలు కోరుతున్నారు

# పొంగులేటికి కేసీఆర్‌కు పోలిక ఎక్కడిది: ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బీఆర్ఎస్ నేతల ఆరోపణలు నిరాధారమని ఖండన.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 15:**

ఇల్లందు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఖండించారు. మంగళవారం ఇల్లందులోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, మాజీ సీఎం కేసీఆర్‌కు పోలిక ఎక్కడుందని ప్రశ్నించారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజల ఆస్తుల రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 22ఏ



సమస్య పాత ప్రభుత్వ హయాం నుంచే కొనసాగుతోందని, దాని సవరణకు మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా మాక్ అసెంబ్లీ నిర్వహించడం సరికాదని, దీనిపై ప్రభుత్వం, స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, బస్సులు తదితర కార్యక్రమాలకు పునాది వేశామని పేర్కొన్నారు.కులాల పేరుతో రుణాలు ఇస్తామని గతంలో ప్రజలను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే అన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి తెలంగాణ దేశానికే రోల్ మోడల్

**గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి ఎనలేనిది:**

**మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 15:**

ఇల్లందు, గిరిజనుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడంతో పాటు, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గురుకులాల స్థాపన, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఎస్టీ నాయకత్వం



రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఎస్టీ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల పట్ల కేసీఆర్ చూపిన చిత్తశుద్ధికి కృతజ్ఞతగా సెప్టెంబర్ 17న ప్రతి తండా, గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవీలాల్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, ఎండీ అబ్దుల్ జబ్బార్, శీలం రమేష్, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, భూక్య దల్‌సింగ్, బొమ్మెర్ల వరప్రసాద్, తాత గణేష్, బోడబాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో న్యాయం చేయాలి

**అవుట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా**

**నమోదు చేసిన తప్పిదాన్ని సరిచేయాలి.**

**తొలి సమయం, ఇల్లందు; సెప్టెంబర్, 15.**

ఇల్లందు: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల పేర్లు ఎల్3 జాబితాలోకి వెళ్లడానికి కారణమైన అధికారుల తప్పిదాన్ని సరిచేసి న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు.ఇల్లందు మున్సిపాలిటీలో వాటర్ సప్లై విభాగంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తమను సంబంధిత వార్డు అధికారులు పొరపాటున ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడంతో ఎల్3 జాబితాలోకి చేర్చారని తెలిపారు. తాము ప్రభుత్వ ఉద్యోగులు కాదని, ఏళ్లుగా తక్కువ



వేతనాలతో అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, పీడీ, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదం వల్ల పేద కార్మిక కుటుంబాలు నష్టపోకుండా వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. మున్సిపల్, ఇందిరమ్మ ఇళ్ల రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదైన వివరాలను సరిచేసి, అర్హులైన కార్మికుల పేర్లను ఎల్3 జాబితా నుంచి తొలగించి ఎల్1 కేటగిరీలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# హనుమంతులపహాడ్‌లో కొలువుదీరిన గణనాథులు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. మండపాలను**

**దర్శించిన మాజీ ఎం. పి .పి చీమల నాగరత్నమ్మ.**

**తొలి సమయం, ఇల్లందు.సెప్టెంబర్; 15:**

ఇల్లందు మండలం, హనుమంతులపహాడ్ గ్రామంలో





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథులు కొలువు దీరారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో గణేష్ యూత్, గరుడ యూత్, రాధాకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక నామస్మరణతో మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ



సందర్భంగా ఇల్లందు మాజీ ఎం. పి .పి.చీమల నాగరత్న గ్రామంలోని వివిధ వినాయక మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమాల్లో ఆయా యూత్ సంఘాల నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



## బి.ఆర్.ఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడి జన్మదిన వేడుకలు.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 15:**

ఇల్లందు: ఇల్లందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బౌసింగ్ సింగ్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ బిందు, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఇల్లందు మండల మాజీ అధ్యక్షుడు శీలం రమేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు జబ్బర్, నియోజకవర్గ నాయకుడు దల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గడ్డిగుట్ట విద్యార్థులకు ధర్మధారా ట్రస్ట్ చేయూత

**30 మంది విద్యార్థులకు స్కూల్**

**బ్యాగులు, స్టేషనరీ పంపిణీ**

**తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 15 :**

మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని గడ్డిగుట్ట జీపీఎస్ పాఠశాలలో బటర్‌ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ సామగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ సంతోష్ నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం బి. శంకర్ విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు



దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ కో–ఆర్డినేటర్ రూప్లా నాయక్‌ను ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో కాంప్లెక్స్ ఎస్సీఆర్పీ బి. రమేష్, పంచాయతీ సెక్రటరీ శ్రీజ, ఉపాధ్యాయులు బేబీరాణి, రమకుమారి, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు లావుడ్యా ప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.





# హిట్ వచ్చింది కానీ.. ఆఫర్స్ మాత్రం లేవు..

## గ్లామర్ బ్యూటీ కేతిక శర్మ పరిస్థితి

**హైదరాబాద్:** కేరీర్ ప్రారంభించిన నాలుగేళ్ల తర్వాత తొలి హిట్ ముఖం చూసిన గ్లామర్ బ్యూటీ కేతిక శర్మకు, విజయం సాధించినా అవకాశాలు మాత్రం తలుపు తట్టడం లేదు. ఆకాష్ పూరి సరసన 'రొమాంటిక్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ, ఆ తర్వాత వరుస ఫ్లాపులను ఎదుర్కొంది. మెగా హీరోలు సాయి ధరమ్ తేజ్ ('బ్రో'), వైష్ణవ్ తేజ్ ('రంగ రంగ వైభవంగా')లతో సినిమాలు చేసినప్పటికీ ఆమె ఫేట్ మారలేదు. ఫలితంగా కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత హీరో శ్రీవిష్ణు సరసన నటించిన 'సింగిల్' సినిమా గతేడాది సమ్మర్‌లో విడుదలై కేతిక కెరీర్‌లో తొలి విజయాన్ని అందించింది. ఫ్లాపుల్లో ఉన్నప్పుడు వచ్చిన ఆఫర్లు, హిట్ వచ్చాక రాకపోవడంతో కేతిక తీవ్ర నిరాశకు గురవుతోంది. నితిన్ 'రాబిన్ హుడ్' చిత్రంలో చేసిన ప్రత్యేక గీతం (ఐటమ్ సాంగ్) కూడా ఆమెకు కొత్త ప్రాజెక్టులను తెచ్చిపెట్టలేకపోయింది. దీంతో టాలీవుడ్‌ను పక్కనపెట్టి తమిళ చిత్రసీమ (కోలీవుడ్) వైపు దృష్టి సారించింది. హిప్ హాప్ తమిళ ఆది కథానాయకుడిగా నటిస్తున్న 'మీసాయ మురుక్కు 2' చిత్రం ద్వారా కోలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. సెప్టెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమాతోనైనా తమిళ తంబీలను ఆకట్టుకుని మళ్లీ బిజీ హీరోయిన్‌గా మారుతుందో లేదో వేచి చూడాలి.



# ఆనంద్‌తో ప్రేమా?.. అలాంటిదేమీ లేదు!

## పెళ్లి రూమర్లకు వైష్ణవి చైతన్య చెక్

**హైదరాబాద్, సెప్టెంబర్** ఇండస్ట్రీలో హీరో హీరోయిన్లు కలిసి ఒకటి రెండు సినిమాలు చేశారంటే చాలు.. వారి మధ్య ఏదో నడుస్తోందంటూ గుసగుసలు మొదలవడం సర్వసాధారణం. డేటింగ్, లవ్‌లో ఉన్నారంటూ పుట్టుకొచ్చే రూమర్లు కొన్నాళ్లపాటు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంటాయి. తాజాగా ఎన్టీవీ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ వైష్ణవి చైతన్య.. తన కో-స్టార్ ఆనంద్ దేవరకొండతో రిలేషన్‌షిప్‌పై వస్తున్న వార్తలకు, పెళ్లి రూమర్లకు ఒక్కసారిగా ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆనంద్ దేవరకొండతో ప్రేమాయణం నడుపుతున్నారంటూ వస్తున్న వార్తలపై ఈ ఇంటర్వ్యూలో యాంకర్ ప్రశ్నించగా వైష్ణవి నిర్మొహమాటంగా స్పందించారు. "మా ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదు. మేమిద్దరం కేవలం కో-స్టార్స్, మంచి ఫ్రెండ్స్ మాత్రమే. మా మధ్య దాదాపు కొన్నేళ్లుగా మంచి ట్రావెల్ ఉంది. బయట వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు" అని కుండబద్దలు కొట్టారు. అంతేకాకుండా, ఆనంద్ రెండు - మూడేళ్లలో పెళ్లి చేసుకునే ఆలోచనలో ఉన్నాడని, తన పెళ్లికి ఇంకా చాలా టైం ఉందని చెబుతూ, తమ బంధంపై వస్తున్న ఊహాగానాలను పూర్తిగా కొట్టిపారేశారు. జీవితంలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను ఎలా దాటాలనే అంశంపై ఆమె స్పందిస్తూ.. "ఎలాంటి గడ్డు పరిస్థితి వచ్చినా దాన్ని అంగీకరించడం, ఓర్పు వహించడం, ఆశతో ముందడుగు వేయడం చాలా ముఖ్యం. మనల్ని మనం నమ్ముకుంటూ ప్రశాంతంగా ఉంటే ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులనైనా అధిగమించవచ్చు" అన్నారు. తన అందం, లైఫ్ స్టైల్ గురించి మాట్లాడుతూ.. వర్కవుట్లు అంటే తనకు ఎంతో ఇష్టమని, అయితే ఫుడ్ విషయంలో పెద్దగా కఠినంగా ఉండనని అన్నారు. చికెన్, ఎగ్స్‌తో పాటు స్వీట్స్ కూడా ఇష్టంగా తింటానని, తనకు నచ్చిన ఫుడ్ తింటూనే వర్కవుట్స్‌తో ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటానని చెప్పుకొచ్చారు. విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ ముందుకు సాగుతున్న ఈ భామ, పెళ్లి రూమర్లను సున్నితంగా కొట్టిపారేసిన విధానం ఇప్పుడు నెటిజన్లను, సినీ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటోంది.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ చేతుల మీదుగా "డింపుల్ కిరాణా & ఫ్యాన్సీ జనరల్ స్టోర్" ప్రారంభం



**తొలి సమయం మహబూబాబాద్/కేసముద్రం సెప్టెంబర్ 15:**
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో "డింపుల్ కిరాణా ఒ ఫ్యాన్సీ జనరల్ స్టోర్"ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని కొమ్మడబోయిన రంజిత్‌కు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపారం దిగ్విజయంగా సాగి, యజమానికి మంచి లాభాలు తేవాలని మరియు గ్రామస్తులకు నాణ్యమైన సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఏర్పుల సునీత కుమారస్వామి, తండ సంపత్, జెనిగల అనిల్, జీజుల వరలక్ష్మీ సందీప్, సోమ మోహన్, అల్లి రమేష్, నల్లగొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో భూ వివాదం కలకలం,ఎస్ఐ వేధిస్తున్నారని బాధితుడి ఆరోపణ – స్పందించిన ఎస్ఐ

- పురుగుమందు డబ్బాతో పోలీస్ స్టేషన్ ఎదుట బాధిత కుటుంబం ధర్నా
- అందరూ సమానమే అన్న ఎస్ఐ రవికుమార్ - జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 15;**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం తూర్పు తండా గ్రామానికి చెందిన గూగులోత్ రూప్ సింగ్ కుటుంబ సభ్యులు సోమవారం దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుమందు డబ్బాతో నిరసన వ్యక్తం చేసిన విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### బాధితుల ఆరోపణ ఏమిటి?

తమ భూ వివాదానికి సంబంధించి శంకర్ అనే వ్యక్తి కేసు పెట్టారని, కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలు పరిశీలించకుండానే తమను పదేపదే స్టేషన్ కు పిలిపించి వేధిస్తున్నారని రూప్ సింగ్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎస్ఐ బి. రవికుమార్ అసభ్య పదజాలంతో దూషించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




### ఆరోపణపై ఎస్ఐ బి.రవికుమార్ స్పందన

ఈ ఆరోపణలపై దంతాలపల్లి ఎస్ఐ బి. రవి కుమార్ స్పందించారు. డోర్నకల్ ను న్యూస్ కు ఇచ్చిన వివరణలో "పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరూ మాకు సమానమే, చట్ట ప్రకారం విచారణ జరుపుతాం, ఎవరినీ కావాలని వేధించే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు.విచారణలో భాగంగానే ఇరువర్గాలను పిలిపించామని, త్వరలోనే విచారణ పూర్తి చేసి న్యాయం చేస్తామని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...